ఘన నివాళి



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శేరిలింగంపల్లి: దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శేరిలింగంపల్లి బాపూనగర్‌లో మంగళవా రం వైఎస్సార్‌సీపీ నాయకుడు నరాల మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్‌ఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుశలసింహారెడ్డి, రాంచందర్ యాదవ్, హథిరామ్, రాయుడు, సాయన్న పాల్గొన్నారు.

కిటకిటలాడిన గణేష్‌గడ్డ దేవస్థానం

పటాన్‌చెరు టౌన్: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలో కొలువైన గణేష్‌గడ్డ దేవస్థానం మంగవారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉత్సవాలలో భాగంగా స్వామివారిని శాకాంబేశ్వరుడి అలంకరించారు. ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్.. 10 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం నిర్వహించిన డ్రైవ్‌లో 10 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహనదారులను మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి రూ.2 వేలు, ఒకరికి రూ.1500, మరో ఎనిమిది మందికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

విఘ్నరాజాయ నమః..

గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అర్చనలు చేస్తున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. టెలికామ్‌నగర్‌లో గణేష్ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఆటాపాటా అదుర్స్ అనిపించడమే కాకుండా అందరినీ ఆకర్షించింది. కర్తాల్ బృందం చిటికెల భజనతో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. అన్నిచోట్లా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి



చందానగర్ జవహర్‌నగర్‌లో గణపతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి, నిర్వాహకులు



నానక్‌రాంగూడలో..



గచ్చిబౌలి డివిజన్‌లో.. కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



మియాపూర్: గణనాథుని సన్నిధిలో ఎంజీ ఎర్త్ మూవర్స్ కుటుంబం



రాయదుర్గంలో..



లింగంపల్లి తారానగర్‌లో..



ఉత్సవాల్లో భాగంగా టెలికామ్‌నగర్‌లో చిటికెల భజన

లక్షలు పలికిన లడ్డూలు

గచ్చిబౌలి/రాయదుర్గం: గణేష్ లడ్డూల వేలంపాటలు పోటాపోటీగా సాగుతున్నాయి. గణేష్ లడ్డూను పాడుకుంటే మంచి జరుగుతుందనే భావనతో ప్రతియేటా ప్రజలు వేలంపాటలో లక్షలాది రూపాయలకు సొంతం చేసుకుంటున్నారు.



చందానగర్ రాజేంద్రరెడ్డినగర్ కాలనీలో వేలంపాటలో రూ.3లక్షలకు లడ్డూను దక్కించుకున్న పట్లోళ్ళ అరవింద్‌రెడ్డి



మసీదుబండలో.. రూ.7.5 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న కాంగ్రెస్ నాయకుడు అనిల్‌కుమార్‌యాదవ్



గోపన్‌పల్లి తండాలో.. రూ.2.10 లక్షలకు పాడిన కృష్ణ కిషోర్

వర్షం.. ఇక్కట్లు



శేరిలింగంపల్లి ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం గంటపాటు కురిసిన వర్షానికి ద్విచక్ర వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. కాసేపు రాకపోకలు ఆగిపోయాయి. వర్షం తగ్గాక వాహనాలు కదిలాయి. శేరిలింగంపల్లి

అక్టోబర్ 12న గ్లోబల్ గ్రేస్ కేన్సర్ రన్.. పోస్టర్ ఆవిష్కరణ



ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ క్యాంపస్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించిన విద్యార్థులు

రాయదుర్గం: కేన్సర్‌పై అవగాహన కల్పించేందుకు గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ పోస్టర్‌ను రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ క్యాంపస్‌లో విద్యార్థులచే ఆవిష్కరింప చేయించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ కేన్సర్‌పై అవగాహన అవసరమని ఈ రన్‌లో ముఖ్యంగా విద్యార్థులు, యువత, ఉద్యోగులను బాగస్వాములను చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎఫ్‌డీడీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ తేజ్ లోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అవగాహనా రన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ అమిత్‌పూరి, సోషల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఫ్యాకల్టీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం నిరసన



రాయదుర్గం: హెచ్‌సీయూ క్యాంపస్‌లోని సెంటర్ ఫర్ ది ఇంటిగ్రేటెడ్ స్టడీస్ విద్యార్థులకు పూర్తిస్థాయి మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు. అంతకుముందు విద్యార్థులు ర్యాలీగా సీఐఎస్ డైరెక్టర్ భవనం వద్ద వచ్చి బైఠాయించి నినాదాలు చేశారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఉమేష్ అంబేద్కర్, ప్రధాన కార్యదర్శి నిహాద్, ఉపాధ్యక్షుడు ఆకాష్, జాయింట్ సెక్రెటరీ త్రివేణి, కల్చరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, వివిధ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఉమేష్ అంబేద్కర్ మాట్లాడుతూ తరగతి గదులు, రీడింగ్ రూమ్, ఫర్నీచర్, వాటర్‌కూలర్లు, వాష్‌రూమ్స్, ల్యాబ్ మరమ్మతులు చేయించాలని కోరారు. ప్రతి కోర్సులో పూర్తిస్థాయి ఫ్యాకల్టీని నియమించాలని డిమాండ్ చేశారు. సీఐఎస్ లైబ్రరీలో అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

పసికందుకు అరుదైన చికిత్స



గచ్చిబౌలి: అతి తక్కువ బరువుతో జన్మించిన పసికందును కాపాడారు కొండాపూర్ హోలిస్టిక్ హాస్పిటల్స్ వైద్యులు. నిజాంపేట్ హోలిస్టిక్ ఆస్పత్రిలో 860 గ్రాముల బరువుతో జన్మించిన బిడ్డను కొండాపూర్ హోలిస్టిక్ ఆస్పత్రికి తరలించారు. ఇన్‌ఫెక్షన్, శ్వాసకోశ వైఫల్యం తదితర సమస్యలుండటంతో మెడికల్ వెంటిలేషన్ ఇతర వైద్య చికిత్సలతో 50 రోజుల ఎన్ఐసీయూ సంరక్షణ అనంతరం 1.57 కిలోల బరువుతో బిడ్డను ఆరోగ్యంగా డిశ్చార్జి చేశామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రుల చైర్మన్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.ఎస్.రామచంద్ర, ఎండి డాక్టర్ తుషార అలూరి, గైనకాలజిస్ట్ డాక్టర్ కోమల్ మిట్టపల్లి, నయోనటాలజీ కన్సల్టెంట్‌లు డాక్టర్ సుభాష్ చక్రవర్తి, డాక్టర్ నర్సింహారెడ్డి , రోబోటిక్ గైనకాలజిస్ట్ డాక్టర్ అమృత జైస్వాల్ పాల్గొన్నారు.

నేడు శంకుస్థాపనలు

గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్‌లో రూ.2.50 కోట్ల అభివృద్ధి పనులకు బుధవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేస్తారు. రాఘవేంద్రకాలనీ బీబ్లాక్, రాజరాజేశ్వరికాలనీ, ఓయూ కాలనీ, కొల్లా లగ్జరియా విల్లాస్ నుంచి హుందాయ్ షోరూమ్ వరకు నిర్మించే సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తారు.

☛ గచ్చిబౌలి డివిజన్‌లో రూ.1.56 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు బుధవారం ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేస్తారు. గోపన్‌పల్లి మంజీరా డైమండ్‌హైట్స్, టీఎన్‌జీఓ కాలనీ, నానక్‌రాంగూడ సీసీరోడ్డు, జీపీఆర్ఏ క్వార్టర్స్ సమీపంలో వరద నీటి కాలువ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారు.